Press News, Vaartha, 29-02-2008, Page No.: 15

# శాస్త్ర సాంకేతిక రంగాలపై విద్యార్థులు దృష్టి సారించాలి

**తిలక్‌నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

శాస్త్ర, సాంకేతిక రంగాలపై విద్యార్థులకు కింది తరగతుల నుంచే అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత జాతీయ మహా సముద్ర సమాచారం సేవా కేంద్రం (ఇన్‌కాయిస్) డైరెక్టర్ డాక్టర్ శైలేష్ నాయక్ అన్నారు. ప్రపంచ సైన్స్‌డేను పురస్కరించుకొని కూకట్‌పల్లి ప్రగతీనగర్‌లోని ఇన్‌కాయిస్‌లో సత్యామా స్కూల్ విద్యార్థులు ఇన్‌కాయిస్‌లోని సైంటిఫిక్ ల్యాబ్‌లలో నిర్వహించే పరిశోధనలను పరిశీలించారు. ఈ సందర్భంగా సునామీ డిపార్ట్‌మెంట్ హెడ్ శ్రీనివాస్‌కుమార్ విద్యార్థులకు సునామీ సంభవిస్తే కలిగే అనర్థాలు, ముందస్తుగా ఏ విధంగా సునామీ హెచ్చరికలు చేయవచ్చో వివరించారు. ఈ సందర్భంగా సైంటిస్ట్ డాక్టర్ రవిచంద్రన్, నాగరాజ్‌కుమార్, టిఎం బాలకృష్ణన్‌నాయర్‌లు పొటెన్షియల్ ఫిషింగ్ జోన్ ల్యాబ్, ఓషియన్ మోడలింగ్ ల్యాబ్, ఓషియన్ స్టేట్ ఫోర్‌కాస్ట్ ల్యాబ్‌లలో నిర్వహించే కార్యకలాపాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కాయిస్ సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.కె.వి.చారి, సత్యామా స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.